1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 231 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 19 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 231 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 19 July 2025 PAGES : 8 PRICE : 3/-

## రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్



- సీఎం చంద్రబాబు ప్రకటన
- అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ -మిగతా 2లో

## నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది

ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య

రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు

ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత



కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో -మిగతా 2లో

## అమరావతి ఓఆర్ఆర్ పనుల్లో వేగం.. భూసేకరణకు రూ.5,300 కోట్లు!

అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు భూసేకరణపై ఎన్‌హెచ్ఏఐ కసరత్తు

140 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం

భూసేకరణ, అటవీ భూముల కోసం రూ.5,300 కోట్ల భారీ వ్యయం అంచనా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మణిహారంలా భావిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వేగవంతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఓఆర్ఆర్ వెడల్పును



70 మీటర్ల నుంచి 140 మీటర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో, అందుకు అనుగుణంగా భూసేకరణ, నిధులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణకే దాదాపు రూ.5,000 కోట్లు, అటవీ భూముల కోసం మరో రూ.300 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ ప్రాథమికంగా అంచనా వేసింది. -మిగతా 2లో

## జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

పోలీసులను నేరస్థులతో, మాఫియా గ్యాంగ్‌లతో పోలుస్తూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఏపీ పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడాన్ని -మిగతా 2లో

## సైబర్ నేరాలను అరికట్టే దిశగా పిటిషన్ల కమిటీ కృషి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

అసెంబ్లీ కమిటీ హాలులో పిటిషన్ల కమిటీ సమావేశం జరిగింది. ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, సైబర్ నేరాల నియంత్రణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణ రాజు మాట్లాడుతూ.. టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేయగానే -మిగతా 2లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు.. సీఎం సిద్ధూ కీలక నిర్ణయం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 18)

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.

తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.

ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి -మిగతా 2లో

## భారత్, చైనా చర్చల్లో తృతీయ పక్షానికి తావులేదు: జై శంకర్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 18)

భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఇటీవల చైనా పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్ యీ తో ఆయన భేటీ అయి ఇరుదేశాలకు సంబంధించిన విషయాల్లో తృతీయ పక్షం (పాక్‌ను ఉద్దేశిస్తూ) జోక్యం చేసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. గతేడాది అక్టోబరులో చైనాతో జరిగిన ఒప్పందం ప్రకారం డెస్పాంగ్, డెమ్‌చోక్‌లో భారత బలగాల పెట్రోలింగ్ పునరుద్ధరణపై జైశంకర్ సంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు స్థిరమైన సరిహద్దు కీలకమని ఈసందర్భంగా జై శంకర్ తెలిపారు. గల్వాన్ ఘర్షణ జరిగి ఐదేళ్లు గడిచిన నేపథ్యంలో ఇరుదేశాల సైన్యం మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంపై ప్రస్తుతం దృష్టి సారించాలన్నారు. ఈసందర్భంగా చైనా పొలిట్‌బ్యూరో సభ్యుడు వాంగ్‌తో ఇరుదేశాల మధ్య వస్తువుల సరఫరాలు సాఫీగా జరగాలని, ఎగుమతులపై ఎలాంటి పరిమితులు విధించకూడదని తెలియజేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ చైనా వెళ్లగా.. టియాంజిన్ వేదికగా జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను కూడా కలిశారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు చర్చించుకున్నట్లు సమాచారం. 2020లో గల్వాన్ ఘటనతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. -మిగతా 2లో



## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఏపీ పురపాలక శాఖమంత్రి నారాయణ తెలిపారు.



అనంతపురంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. "ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క హామీ నుంచి వెనక్కి తగ్గట్లేదు. సీఎం -మిగతా 2లో

## ఏపీ మద్యం కుంభకోణంపై ఈడీ విచారణ జరపాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 18)

ఏపీ మద్యం కుంభకోణంపై ఈడీ ఇంకా ఎందుకు విచారణ జరపట్లేదని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కుంభకోణంపై ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించాలని కోరారు. బిగ్‌బాస్ అండతో రూ.3,200 కోట్ల దోపిడీ చేసిన నేరగాళ్ల పనిపట్టాలన్నారు. -మిగతా 2లో



## రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు.. 'విష' కుట్ర వెనుక ఉక్రెయిన్..?



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూలై 18)

ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా పోరు సాగిస్తున్న రష్యన్ సైనికులకు కొత్త గుబులు పట్టుకుంది. ఇటీవల ఫ్రంట్ లైన్ లో ఉన్న నలుగురు సైనికులు తోటి సిబ్బంది కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. విషం కలిపిన నీళ్లను తాగడం వల్లే వారు మృతి చెందినట్లు తెలిసింది. ఇదే నీళ్లు తాగిన చాలా మంది సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా ఆక్రమిత దొనెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.'అవర్ వాటర్' పేరుతో ఉన్న ఈ నీళ్ల బాటిళ్లు మానవతా సాయం కింద ఈ ప్రాంతానికి వచ్చినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. క్రిమియాలోని సిమ్‌ఫెరోపోల్ నుంచి వీటిని పంపించినట్లు గుర్తించారు. ఈ బాటిళ్లను ఎవరు పంపారు? ఫ్రంట్‌లైన్ జవాన్ల చేతికి ఎలా వచ్చాయి? వాటిలో ఎవరు విషం కలిపారన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ కుట్ర వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం, సరకుల రవాణాకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ కోవర్ట్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని రష్యన్ మిలిటరీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ వర్గాలు ఖండిస్తున్నాయి. సైనికుల డ్రగ్స్ వినియోగాన్ని దాచిపెట్టేందుకే మాస్కో ఈ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డాయి. -మిగతా 2లో

# రాష్ట్రంలో వైసీపీ అనేది ముగిసిన అధ్యాయం

జగన్ తిరిగి అధికారంలోకి రావడం పగటి కల

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

48 మంది లబ్ధిదారులకు రూ.85.05 లక్షల

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 18)

రాష్ట్రంలో వైకాపా అనేది ముగిసిన అధ్యాయం, జగన్ రెడ్డి తిరిగి అధికారంలో రావడం పగటికల అని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చిన పాపానికి భరించలేని అరాచకాలతో చెలరేగి పోయిన వైకాపా కథను ప్రజలు ఎప్పుడో ముగిం చారని, ఇప్పుడు జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తామంటూ భ్రమల్లో బెదిరింపులకు పాల్పడు తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రజలపై రాక్షస పాలన నడిపించిన నాయకుడికి తిరిగి అవకాశం రావాలన్న ఆలోచనే ఆశ్చర్యంగా ఉందన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో శుక్రవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కొందరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 48 మంది లబ్ధిదారులకు రూ.85.05 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ గడిచిన ఒక్క ఏడాదిలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 50,250 మందికి రూ.394 కోట్లు %జవీ=ఖీ% ద్వారా అందించామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాలనే ఒకేఒక్క సంకల్పంతో పని చేస్తున్న ఈ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తోందని, ఇప్పటివరకు వినుకొండ నియోజకవర్గంలో 604 మందికి రూ.4.72 కోట్లు పంపిణీ చేశామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల్లోనే సాయం అందించగలుగు తున్నామన్నారు. ప్రజల్ని కాపాడుకునే ప్రభుత్వానికి, జగన్‌లా వేధించి ప్రాణాలు తీసే వారికి ఇదే తేడా అన్న జీవీ కొన్నిరోజులుగా జగన్, వైకాపా చేస్తున్న రాజకీయ విమర్శలు, పోలీసులపై వారి బెది రింపులను తీవ్రంగా ఖండించారు. అవినీతి, అరాచకం అనే రెండు పదాలలకే కేరాఫ్‌గా మిగిలి పోయిన వైకాపా ప్రజలు బుద్ధి చెప్పినా సైకోల్లానే ప్రవర్తించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పోలీసుల సంగత తేలుస్తామని బెదిరిస్తున్న జగన్ కలలు ఎప్పటికీ తీరే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. దళితులు, బీసీల్ని పొట్టన పెట్టుకున్న దారుణాల్ని మరిచిపోయి మళ్లీ అధికారం అంటున్న జగన్ పార్టీకి ఈసారి సింగిల్ డిజిట్ సీట్లు కూడా వచ్చే అవకాశం లేద ని చురకలు వేశారు. జల్లయ్య, చంద్రయ్య లాంటి బీసీలను వేటకొడవళ్లతో నరికించారని, దళితుల డోర్ డెలివరీగా చేసిన నాటి దుర్మార్గాలను జగన్ ఎప్పటికీ కడుక్కోలేరన్నారు. వాటికి శాస్తిగానే ప్రజలు 151 నుంచి 11కి పడేసిన పార్టీకి తిరిగి అధికారం ఎప్పటికీ సాధ్యమయ్యే మాట కాదన్నారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రం చీకటిలోకి వెళ్లిపోతుందని ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే 94శాతం స్ట్రైక్ రేట్, 164 స్థానాలతో కూటమికి పట్టం కట్టారని చెప్పారు. ప్రజల ఆ తీర్పును అంగీకరించకుండా, అధికారంపై భ్రమలో ఉన్న జగన్, ఆ పార్టీ నేతలు ఇకనైనా ప్రజాస్వామ్య విలువలకు గౌరవం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక పై ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛదినస్

కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

ప్లాస్టిక్ రహిత పట్టణంగా చేసేందుకు అందరూ సహకరించాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 18)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలమేరకు సంభంధిత అధికారులతో కలిసి కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు సంభంధిత అధికారులతో కలిసి కంభం పట్టణంలో ఇక పై ఎవరు కూడా ప్లాస్టిక్ వాడకూడదన్నారు. అందరికి రెండు రోజులు గడువు ఇస్తున్నామని, రెండు రోజుల తరువాత ఎవరు ప్లాస్టిక్ వాడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే మీ దుకాణాల ముందు చెత్త ఉంచకూడదని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా కంభం పట్టణాన్ని తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు, సంబంధిత అధికారులు కంభం పట్టణ ప్రజలను కోరారు.

మొదటి పేజీ తరువాయి

# రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు.

ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది.

అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది

సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమరావతి ఓఆర్ఆర్ పనుల్లో వేగం.. భూసేకరణకు రూ.5,300 కోట్లు!

మొత్తం 189 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ ఓఆర్ఆర్.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల మీదుగా వెళ్లనుంది. దీనికోసం సుమారు 3,400 హెక్టార్ల ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములతో పాటు 250 హెక్టార్ల అటవీ భూములు అవసరమవుతాయని అధికారులు గుర్తించారు. గతంలో 70 మీటర్ల వెడల్పు ప్రతిపాదనతో పోలిస్తే భూమి అవసరాలు, బడ్జెట్ రెట్టింపు కావడం గమనార్హం.

ఈ భారీ ప్రాజెక్టును 8 నుంచి 10 ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టాలని భావిస్తున్నారు. సగటున 25 కిలోమీటర్లకు ఒక ప్యాకేజీ చొప్పున పనులు కేటాయించనున్నారు. కృష్ణా నదిపై అమరావతికి సమీపంలో మున్నలూరు-ముత్తాయిపాలెం మధ్య ఒకటి, వల్లూరుపాలెం-వల్లభాపురం మధ్య మరొకటి చొప్పున రెండు భారీ వంతెనలను నిర్మించనున్నారు. ఈ వంతెనలను వేర్వేరు ప్యాకేజీలుగా చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎన్‌హెచ్ఏఐ అధికారులు సిద్ధం చేస్తున్న సమగ్ర నివేదికను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు పంపనున్నారు. అక్కడ వివిధ కమిటీల ఆమోదం తర్వాత కేంద్ర మంత్రివర్గం తుది అనుమతి ఇవ్వనుంది. అనంతరం భూసేకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుంది. ఆరు జాతీయ రహదారులను అనుసంధానించే ఈ ఓఆర్ఆర్‌కు కొత్త జాతీయ రహదారి నంబర్‌ను కేటాయించాలని కూడా కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు.

# జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

ఖండించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆ సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ హజరత్తయ్యలు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు విధులు నిర్వహించిన పోలీసులే.. ప్రస్తుతం పనిచేస్తున్నారన్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. బాధ్యత కలిగిన పదవిలో ఉంటూ పోలీసులను కించపరిచేలా మాట్లాడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పోలీసులు ఒక వర్గానికి కొమ్ము కాస్తూ.. వైకాపా నాయకులను బెదిరిస్తున్నారని అనడం దుర్మార్గమన్నారు. దేశవ్యాప్తంగా ఏపీ పోలీసుల పనితీరును ప్రశంసిస్తుంటే.. జగన్ నిందారోపణలు చేయడం శోచనీయమన్నారు. డీఎస్పీలు, సీఐలు డబ్బులు వసూలు చేసి, ఎమ్మెల్యేలకు ఇస్తున్నారని నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. పోలీస్ శాఖలో ఓ ఉన్నతాధికారిని మాఫియా డాన్‌తో పోలుస్తూ మాట్లాడడాన్ని ఖండించారు. ఐపీఎస్ అధికారి సిద్ధార్థ కౌశల్ వ్యక్తిగత కారణాలతో వీఆర్ఎస్ తీసుకుంటే, దాన్నీ రాజకీయానికి వాడుకోవడం తగదని వెల్లడించారు. జగన్ పర్యటనల్లో పోలీసులపై భౌతిక దాడులు జరగడం దుర్మార్గమని వెల్లడించారు. పోలీసులు రూల్ ఆఫ్ లాను నిష్పక్షపాతంగా అమలు చేస్తారని, ఏ వర్గానికో, రాజకీయ పార్టీకో కొమ్ము కాయరనే సంగతి తెలుసుకోవాలని సూచించారు.

# సైబర్ నేరాలను అరికట్టే దిశగా పిటిషన్ల కమిటీ కృషి

సైబర్ నేరం రిజిస్టరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బెట్టింగ్ యాప్‌లపైనా ఈ నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. ఇది 24 గంటలూ సీఐడీ పరిధిలో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టే దిశగా పిటిషన్ల కమిటీ కృషి చేస్తోందని వివరించారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే నష్టాలపై సినీ తారలు, సెలబ్రిటీలతో ప్రచారం చేయిస్తామన్నారు.

# భారత్, చైనా చర్చల్లో తృతీయ పక్షానికి తావులేదు: జై శంకర్

జూన్‌లో చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయిన సంగతి తెలిసిందే.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది.. కానీ, చెత్త తొలగించలేదు. కూటమి ప్రభుత్వం రాగానే చెత్తపై పన్ను తొలగించాం" అని మంత్రి తెలిపారు.

# ఏపీ మద్యం కుంభకోణంపై ఈడీ విచారణ జరపాలి

30 వేల మంది ప్రాణాలు తీసి లక్షల మందిని అనారోగ్యంతో మంచాన పడేశారని ధ్వజమెత్తారు. మద్యం స్కామ్ సూత్రధారుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈడీ వెంటనే స్పందించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# రష్యా సైనికులను వణికిస్తున్న నీళ్ల బాటిళ్లు.. 'విష' కుట్ర వెనుక ఉక్రెయిన్..?

ఉక్రెయిన్‌పై భారీ దాడులు

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. శుక్రవారం 500 కేజీల భారీ గ్లైడ్ బాంబును ప్రయోగించింది. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు మృతిచెందగా.. కనీసం 25 మంది గాయపడ్డారు. 50 దుకాణాలు, 13 నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. అంతకుముందు గురువారం మాస్కోను లక్ష్యంగా చేసుకుని కీవ్ 100కి పైగా డ్రోన్లను ప్రయోగించింది. వీటిని సమర్థంగా కూల్చేసినట్లు రష్యా వెల్లడించింది.

# ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు.. సీఎం సిద్ధూ కీలక నిర్ణయం

పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది.

ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది.

# ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతిపౌరుడి న్యాయమే కూటమి ధ్యేయం ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 18)

ప్రతి ఇంటికీ సంక్షేమంతో పాటు ప్రతిపౌరుడికి న్యాయమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ఆ దిశగానే ప్రజాదర్బార్‌ల ద్వారా గణనీయమైన మార్పు తీసుకుని వస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి అధికారి అర్జీలు తిరిగి రాకుండా పరిష్కారమే అజెండా కావాలన్న లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై 185 అర్జీలు వచ్చాయి. అవన్నీ ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ





ఇచ్చారు. విద్యుత్, రెవెన్యూ సమస్యలు, పింఛన్లు సహా తదితర అంశాలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిల్లో అప్ప టికప్పుడే కొందరి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కారించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయు లు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ఇక్కడకు వచ్చే విజ్ఞప్తులపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసానికి ఎలాంటి ఇబ్బంది వాటిల్లకుండా చూడాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తమ బాధలు చెప్పడానికి ఎక్కడికీ వెళ్లలేక విసిగిపోయారని, ఇప్పుడు తలుపు తట్టగానే స్పందించే ప్రభుత్వాన్ని చూసి ఆశతో ముందుకు వస్తున్నారని అభిప్రాయపడ్డారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం



## మైక్రో ఆర్టిస్ట్ మహితకు కలెక్టర్ మురళి ఆర్థిక ప్రోత్సాహం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 18)

చీరాలకు చెందిన మైక్రో ఆర్టిస్ట్ అన్నం మహిత జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలిశారు. తన అద్భుతమైన కళా ప్రతిభతో మహిత 93 పెన్సిల్స్‌పై నెల్సన్ మండేలా జీవిత చరిత్రను, మరో 810 పెన్సిల్స్‌పై మహాభారతంలోని (తరువాయి 4లో...)

# రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా పి4 విధానం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

రాష్ట్రంలోని పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం పి 4 విధానాన్ని రూపొందించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన బంగారు కుటుంబాలను, మార్గదర్శకులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో సమావేశమై జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్) కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో 74 వేల 911 ' బంగారు కుటుంబా' లను ప్రాథమికంగా గుర్తించామన్నారు. వీరికి కావాల్సిన అవసరాలను గుర్తించడంతోపాటు వాటిని సమకూర్చి ఆయా కుటుంబాలకు అండగా ఉండే మార్గదర్శకులను కూడా ఈ నెల 25వ తేదీ లోపు గ్రామ, వార్డు సభలు నిర్వహించి గుర్తించాలన్నారు. పీ4 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఇందులో మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి మనసుతో పని చేయాలన్నారు. బంగారు కుటుంబాలు మరియు మార్గదర్శకుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పి4 వెబ్ సైట్ లో పొందు పరచాలన్నారు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, ఎన్.ఆర్.ఐ.లు, ఇతర ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా హోదాతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న అందరూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పీ4 కార్యక్రమం కింద మార్గదర్శకులు ఏం చేయాలి, ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. ఏ బంగారు కుటుంబాన్ని ఏ మార్గదర్శకునికి దత్తత ఇవ్వాలి అనేది చాలా ముఖ్యమైనదని అందుకనుగుణంగా సచివాలయం వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలన్నారు. మార్గదర్శకులకు వారి దగ్గర్లో ఉన్న బంగారు కుటుంబాలని దత్తత ఇవ్వాలని, దీని ద్వారా బంగారు కుటుంబాలకు మంచి జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాల గురించి మార్గదర్శకులకు పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేయాలని, బంగారు కుటుంబాల కష్టాలు, వారికి కావలసినది కనిపెట్టి దాని తొలిగించే కార్యక్రమం మార్గదర్శకుల ద్వారా చేయించాలన్నారు. పీ4 కార్యక్రమం పాలసీని క్షేత్ర స్థాయిలో ప్రతి





ఒక్కరికి అవగాహన కలిపించాలని, బంగారు కుటుంబాలకు, మార్గదర్శకులకు సమాచారం పక్కాగా ఉంటేనే ఈ కార్యక్రమం ఉద్దేశం నెరవేరుతుందని, ఇందుకనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం వార్డు, గ్రామ సభలు నిర్వహించి పి 4 కార్యక్రమ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం వుందని, దీనికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మార్గ దర్శకులను గుర్తించి వారికి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంను వివరించాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ఆగస్టు 15వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మాసం లో " ప్లాస్టిక్ కాల్యుషం అంతం " అనే అంశంతో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని అందుకనుగుణంగా దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంను నివారించేలా తొలుత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై పర్యవేక్షించడం జరుగుందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, సత్యనారాయణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా, డిఆర్డిఏ, మెప్మా, హౌసింగ్ పిడి లు జోసెఫ్ కుమార్, నారాయణ, శ్రీహరి, శ్రీనివాస ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిటిసి సుశీల, డిసిఓ పద్మశ్రీ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ బాల శంకరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి పాటుపడాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 18)

రైతుల అభ్యున్నతికి పాటుపడి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో పీసీపల్లి సింగిల్ విండో ఛైర్మన్ పరిమి ఈశ్వరరావు, పీసీ పల్లి టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఉగ్రను కలిశారు. సొసైటీ అధ్యక్షులుగా నియామకం చేసేలా కృషి చేసిన ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపేందుకు టీడీపీ నాయకులతో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పేరుతో రుణాల మంజూరు లో పెద్ద గోల్‌మాల్ జరిగిందన్నారు. గత ఐదేళ్ళ పాలనలో రుణాల మంజూరులో జరిగిన అవకతవకల పై చర్యలు తీసుకునేలా ఛైర్మన్, సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు భరోసాగా నిలవాల్సిన బాధ్యత ఛైర్మన్ పై ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు వస్తాయన్నారు. కనిగిరి, లింగారెడ్డిపల్లి, హనుమంతునిపాడు సొసైటీలకు ఛైర్మన్‌ల నియామక ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికే కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పీసీపల్లి సొసైటీ ఛైర్మన్ ఈశ్వరరావును సత్కరించారు. కృతజ్ఞతగా సొసైటీ ఛైర్మన్ ఈశ్వరరావు ఎమ్మెల్యే ఉగ్రను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పరిమి ఈశ్వరరావు మాట్లాడుతూ తన పై నమ్మకంతో (తరువాయి 4లో...)

## మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

అధిక శబ్దంతో వాడే మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. మంగమూరు డొంకలోని బ్రహ్మంగారి గుడి వద్ద గత ఆరు నెలలుగా పోలీసు రైడ్ చేసి స్వాధీనం చేసుకున్న మాడిఫై సైలెన్సర్లను రోడ్డు రోలర్తో తొక్కించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుమారు పదివేల రూపాయల నుండి 80000 వరకు ఉండే మాడిఫై 550 సైలెన్సర్లుని తొక్కించడం జరిగిందని వీటి విలువ 25 లక్షల రూపాయలు అంచనా ఉంటుందన్నారు. యువత ద్విచక్ర వాహనాలకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్ కాకుండా మాడుఫైడ్ సైలెన్సర్లను ఏర్పాటు చేసుకొని నగరంలో చక్కెరలు కొడుతూ, అదొక శబ్దాన్ని కలిగిస్తూ, మహిళలు సంచరించే ప్రాంతంలో ఒక్కసారిగా శబ్దాన్ని తెప్పించటం అసౌకర్యానికి గురి చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. (తరువాయి 4లో...)



## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు శాపంగా మారింది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక పార్టీ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. గడిచిన ఏడాదిలో 250 మంది రైతులు బలవర్మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అమ్మబోతే అడవి...ప్రజలు కొనబోతే కొరివి... అన్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితి ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు అని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల పాలిట శాపంగా మారాడని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా...లేదా అని ప్రశ్నించారు. (తరువాయి 4లో...)




## అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించాలి

### జిల్లా విద్యుత్‌శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఏపీ సీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్ మరియు పీఎం సూర్య ఘర్ పురోగతి మీద మరియు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు పట్ల ఉన్న (తరువాయి 4లో...)

## ప్రధాని మోడీ 11 ఏళ్ల సుపరిపాలన బిజెపి నాయకుల ద్వారా ఇంటింటికీ ప్రచారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుదీర్ఘ సుపరిపాలన సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజల అభ్యున్నతికి దోహదపడే పథకాలను వివరిస్తూ బిజెపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. పొదిలి పట్టణం 16వ వార్డులో బిజెపి నాయకులు ఆకుపాటి లక్ష్మణ్, జిల్లా మైనారిటీ కో-కన్వీనర్ ఖాదర్ బాషా, నూతక్కి నాగేశ్వరరావు తదితరులు కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రజలతో నేరుగా ముఖాముఖీగా మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ౹ ఉజ్వల యోజన, ఆరోగ్య భారత్, పిఎం అవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ముద్రా రుణాలు, జనధన్ ఖాతాలు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలపై విపులంగా వివరించారు. ప్రతి ఒక్క పౌరుడి జీవితంలో మార్పు తీసుకొచ్చే విధంగా మోడీ పాలన సాగుతుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా నేతలు వెల్లడించారు. బిజెపి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నేతలు తెలిపారు.

## నల్లగుంట్ల హత్యకేసులో కీలక ముద్దాయిలు అరెస్ట్






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 18)

దోర్నాల మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో ఇటీవల జరిగిన దారుణ హత్యకేసులో కీలక ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం దోర్నాల పోలీస్ స్టేషన్‌లో యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకర్‌రావు, ఎస్ఐ మహేష్‌లు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. బైరబోయిన విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చిందన్నారు. ఆమె భర్త బైరబోయిన వెంకటేశ్వర్లు (33) నల్లగుంట్ల గ్రామానికి చెందినవారిగా తెలిపింది. హత్యకు గురైన వ్యక్తి తండ్రి చిన్నయ్య అదే గ్రామానికి చెందినవారన్నారు. ఈ హత్యకు సంబంధించిన కేసులో మొద్దు తిరుపతిరావు (తిరుపతయ్య ), బైరబోయిన బాల తిరుమలయ్య, మొద్దు వెంకటేశ్వర్లు, మొద్దు రాము కుమార్‌తో పాటు ఓ బాలుడిని కూడా అరెస్టు చేశామన్నారు. గతంలో జరిగిన వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఈ దారుణ ఘటన జరిగినట్టు పోలీసుల అనుమానం. 2022 ఫిబ్రవరి 9న నల్లగుంట్లకు చెందిన మొద్దు వెంకటేశ్వర్లు హత్యకు గురయ్యారు. ఆ హత్యలో బైరబోయిన వెంకటేశ్వర్లు పాత్ర ఉందని నమ్మిన ఈ ముద్దాయిలు, ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతో ముందుగానే పథకం వేశారని తెలిపారు. జులై 4, 2025న రాత్రి 11 గంటల సమయంలో పీర్ల పండుగ సందర్భంగా ఊరేగింపు జరుగుతుండగా, పీర్లకు మొక్కుతున్న సమయంలో బైరబోయిన వెంకటేశ్వర్లు పై ముద్దాయిలు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల ఆచూకీ తెలుసుకొని, దోర్నాల మండలం కోర్రప్రోలు వద్ద నల్లగుంట్ల అడ్డ రోడ్డులో వారిని మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందని సిఐ తెలిపారు.

## డివిజన్‌లో పోస్ట్ ఆఫీసు సేవలు తాత్కాలికంగా నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 18)

మార్కాపురం డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసుల్లో జూలై 18 నుంచి 21వ తేదీ వరకు పోస్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్టు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమయంలో కొత్త సాఫ్ట్వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్న కారణంగా, అన్ని రకాల పోస్టల్ సేవలు నిలిపివేయనున్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్











మాడుపై సైలెన్సర్లు కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని జిల్లా ఎస్పీ యువతని హెచ్చరించారు. నిరంతరం పోలీసులు మాడిఫై సైలెన్సర్లపై ప్రత్యేక నిఘాతో పాటుగా బైక్ రేసర్లు నిర్వహించే వారిపై కూడా నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఎక్కడైనా బైకు రేసర్లు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. యువతని ఆకర్షిస్తున్న గంజా మోత్తు పదార్థాలపై ప్రత్యేక ద్రుష్టి ఏర్పాటు చేశామని ఈ సంవత్సర కాలంలో ఎక్కువమందిని గంజాయి దారులను కేసులు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగిందని ఇకమీదట కూడా ప్రత్యేకంగా ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, ట్రాఫిక్ సిబ్బంది మాల్యాద్రి, వినోద్, ఖాదర్, శ్రీనివాస్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఆర్టిస్ట్ మహితకు కలెక్టర్ మురళి ఆర్థిక ప్రోత్సాహం






700 శ్లోకాలను అత్యంత సూక్ష్మంగా చెక్కి అందరి ప్రశంసలు అందుకున్నారు. మహిత అసాధారణ ప్రతిభను కలెక్టర్ మురళి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తన వంతు సహాయంగా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో మహితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య యాదవ్ పాల్గొన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా కలెక్టర్ తీసుకున్న ఈ చొరవను పలువురు అభినందిస్తున్నారు.

## రైతుల అభ్యున్నతికి పాటుపడాలి



ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సొసైటీకి ఛైర్మన్ గా నియమించారన్నారు. ఈ నియామకంతో తన పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పార్టీ నాయకుల సహకారంతో పాటు రైతుల సూచనలు, సలహాలు పాటిస్తూ రైతన్నకు చేదోడు, వాదోడుగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, కడప ఓబుల్‌రెడ్డి, పువ్వాడి నాగరాజు, మల్లిఖార్జున, ఏల్చూరి మల్లిఖార్జున గుప్త, వీరపనేని పెద్దన్న, కొల్లా శ్రీరాములు, కృషా&ణరెడ్డి, కొండప నాయుడు, మూలె బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 102 ఎకరాల భూమికి విముక్తి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 18)

దశాబ్దాలుగా 22 ఏలో ఉన్న 102 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలోని రైతులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. సాగులో ఉన్న ఆ భూమి యజమానులకు పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ముత్తుపల్లి గ్రామంలోని 87 మంది రైతులకు చెందిన 102 ఎకరాల భూమికి రైతు వారి పట్టా భూమి కింద పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. ఆ భూమికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఆ భూమిని పోరంబోకు భూమిగా దస్త్రాలలో నమోదు చేశారన్నారు. తప్పుగా నమోదు చేయడం ద్వారా ఆరు దశాబ్దాలుగా సదరు రైతులు ఇబ్బందులు పడుతున్నామని 20 రోజుల క్రితం కలెక్టర్ కు విన్నవించారు. మా భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని, సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపించారు. తదుపరి రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెవిన్యూ దస్త్రాలలో తప్పుగా నమోదు చేయడం ద్వారానే ఆ గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామన్నారు. అప్పట్లో ఉన్న రెవెన్యూ అధికారులు వాటిని సరి చేయక పోవడంతోనే 1987లో పోరంబోకు భూములుగా దస్త్రాలలో నమోదయ్యిందన్నారు. తదుపరి 22 ఏ నిషేధిత భూముల జాబితాలోకి వెళ్లిపోయిందని తెలిపారు. దశాబ్దాల క్రితం దస్త్రాలన్ని క్షుణ్ణంగా పరిశీలించి, విచారించిన తదుపరి ఆ భూములు 87 మంది రైతులవేనని తేలిందన్నారు. ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ఆ భూమికి సాగు పట్టా భూమిగా గుర్తించామన్నారు. సదరు రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతో కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత రెవెన్యూ దస్త్రాలలో నమోదు చేస్తామని, 87 మందికి పూర్తిస్థాయిలో యాజమాన్య హక్కులు కల్పిస్తామని చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, నిజాంపట్నం తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ముత్తుపల్లి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించాలి




అపోహలను తొలగించాలని ప్రతి ఒక్కరికి స్మార్ట్ మీటర్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మారుతున్న సమాజంలో స్మార్ట్ మీటర్ వల్ల కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, ఎస్. ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇప్పుడు వాటిని ఎందుకు పెడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేత నీలం కృషితో మాదిగ యువకుని బలవన్మరణం కేసులో భార్యకు 8,25,000 రిలీఫ్, తల్లికి ఎస్సీ, ఎస్టీ మంత్లి పెన్షన్ మంజూరు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

పొదిలికి చెందిన మాగులూరి రవి కుమార్ అనే మాదిగ యువకుని బలన్మరణం కేసులో భార్య సలోమికి రూ.8,25,000 రిలీఫ్, తల్లి దైవ కట్టాక్షంకు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక మంత్లీ పెన్షన్ రూ.6,250లు దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్టు నీలం నాగేంద్ర ప్రకటనలో తెలిపారు. పొదిలి పట్టణ టైలర్స్ కాలానికి చెందిన మాగులూరి రవి కుమార్ ఆటో నడుపుతూ జీవిస్తుంటాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలోని బిసి కులానికి చెందిన మహిళతో సహజీవనం చేసేవాడు. ఈ క్రమంలో మాగులూరి రవి మాదిగ కులానికి చెందిన వాడు కావటంతో మహిళ బంధువు అయినా భాస్కరాచారి రవి పై కక్ష పెంచుకున్నాడు, ఆ మహిళ భర్తను రవి పైకి రెచ్చ కొట్టాడు. భాస్కరాచారి మాటలతో కుల ఉన్మాదంతో మహిళ భర్త భాస్కర్ మాగులూరి రవి ఇంటికి వెళ్లి రవిని చంపుతాను అని బెదిరించి వచ్చాడు. భీతిల్లిన రవి కుటుంబ సభ్యులు ఆ మహిళ ఇంటికి వెళ్ళోద్దు అని రవిని వారించారు. ఈ ఘటన గత సంవత్సరం ఫిబ్రవరి ఆరో తేదీన జరిగింది. కానీ ఐదు సంవత్సరాలుగా మహిళతో ఉన్న సంబంధాన్ని రవి వదులుకోలేక పోయాడు. ఇంట్లో ఉన్న లక్ష రూపాయిల నగదు తీసుకుని ఇంట్లో అలిగి వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు అందరు రవి కోసం తెలిసిన చోట అంతటా వెతికారు. కానీ మరసటి రోజు ఉదయం రవి కుమార్ శవం మహిళ ఇంట్లో ఉంది . రవిని చంపి మహిళ ఇంట్లో ఉరి వేసుకున్నట్లు సృష్టించారు అని హతుని భార్య సలోమి పొదిలి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. ఈ ఘటన క్రైం నంబర్ 35/24 అనుమానాస్పద మరణంగా పోలీస్ కేస్ నమోదు చేశారు.



కానీ రాజకీయ అండతో రవి కుమార్ పోస్ట్మార్టం రిపోర్ట్ సంవత్సరం అయినా పోలీసులు తెప్పించలేదు. పోలీస్ స్టేషన్ చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. తమకు న్యాయం చెయ్యాలి అని మాగులూరి రవి కుటుంబ సభ్యులు ఒంగోలులో ఉన్న దళిత నేత నీలం నాగేంద్రరావుని మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి ద్వారా ఆశ్రయించారు. అంతట నీలం నాగేంద్రం పొదిలి వెళ్లి రవి కుమార్ మరణించిన ఇంటిని, గదిని, పరిసరాలను పరిశీలించారు. పోలీసులు శవాన్ని చూడనివ్వకుండా అడ్డుపడి హడావుడిగా హాస్పటల్కు తీసుకెళ్లారు అని హతుని బంధువులు వాపోయారు. అంతటా పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వరులుతో కేసు విషయాన్ని చర్చించారు. అనుమానాస్పద మరణం సీఆర్పీసీ 174 నుండి ఐపీసీ 306 బలవన్మరణంగా కేస్ నమోదు చేశారే గానీ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఎందుకు వెయ్యలేదు అని పొదిలి సిఐని నీలం ప్రశ్నించారు. ఎస్సీలు ఇతర కులాలచే వేధించబడి బలవన్మరణం చెందితే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ 3,(2), (వీ) వెయ్యవలసి ఉందన్నారు. తనకు సంబంధం లేదు అని ఆ సెక్షన్ రాదు అని పొదిలి యస్ఐని కలవాలి అని సూచించారు. మరల పొదిలి యస్ఐ వేమనని కలిసి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వివరించి చూపించగా తాను నేరుగా సెక్షన్ మార్చలేను అన్నారు. దర్శి డీస్పీ అనుమతి తీసుకోవాలి అన్నారు. దర్శి డీస్పీ లక్ష్మి నారాయణ కేసులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పరిశీలిస్తున్నామని కొంత కాలం కాలయాపన చేశారు. మరల దర్శి డీస్పీని కలిసి ఎస్సీ, ఎస్టీని వివరిస్తే లీగల్ ఒపీనియన్ తెపిస్తాం అన్నారు. కానీ నేరుగా జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుండి క్లారిఫికేషన్ తీసుకోకుండా పొదిలి గవర్నమెంట్ ప్లీడర్కు లెటర్ రాశారు. మరల పొదిలి గవర్నమెంట్ ప్లీడర్ ఒపీనియన్ ఇవ్వలేదు అన్నారు. ఎస్సీ, ఎస్టీ యాక్టుల్లో లీగల్ ఒపీనియన్ ఆ కోర్టుకే సంబంధించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇవ్వాలి అని పొదిలి యస్ఐ వేమనకు నీలం తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో పొదిలి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోస్ట్మార్టం రిపోర్ట్, స్పెషల్ పిపి నుంచి లీగల్ ఒపీనియన్ తెప్పించి కేసును ఎస్సీ, ఎస్టీ యాక్ట్గా మార్చారు. అంతటా దళిత నేత నీలం నాగేంద్రం మాగులూరి రవి కేసులో రిలీఫ్ ఇవ్వాలి అని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు . ఎట్టకేలకు నీలం నాగేంద్రరావు కృషితో మాదిగ యువకుడు మాగులూరి రవి భార్య సలోమి కి రూ.8,25,000 రిలీఫ్ తల్లి దైవ కటాక్షంకు రూ.6,250ల ఎస్సీ, ఎస్టీ స్పెషల్ పెన్షన్ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా మంజూరు చేశారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించిన పోలీసులు

## తల్లితండ్రులు పిల్లల నడవడికలపై దృష్టి సారించాలి

## సిఐ మల్లిఖార్జున





(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 18)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, డ్రగ్స్, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం పై మరియు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మీ తల్లితండ్రులు మీమీద ఎంతో ప్రేమతో నమ్మకంతో మీరు భవిష్యత్తులో ఎంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారన్నారు. కనుక మీరు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా బాగా చదువుకొని మీ తల్లితండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలన్నారు. డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మైనర్ బాలురు ఎలాంటి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ పై అవగాహన లేకుండా వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు అతివేగం కూడా ప్రమాదాలకు దారి తీస్తుందని, అలాగే విద్యార్థినులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి తెలుసుకుని ఎవరైనా మీ పట్ల చెడుగా ప్రవర్తిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి, మీ తల్లితండ్రులకు, పోలీసులకు తెలపాలన్నారు. అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే తల్లితండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. మీ పిల్లల నడవడిక, అలవాట్లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్ బర్లి పొగాకు కొనుగోలుకు జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ ఆమోదం



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 18)

జిల్లాస్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సమావేశంలో పలు అంశలను ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు చేసిన 2529.650 మెట్రిక్ టన్నులను బ్లాక్ బర్లి పొగాకును జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకును గోడౌన్లలో కొంతవరకు పెట్టడం జరిగిందన్నారు. మిగిలిన పొగాకును వేరొక పెద్ద గోడౌన్లకు తరలించి, ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాల్లో పొగాకు కొనుగోలు చేయుటకు తీర్మానించడం జరిగిందన్నారు. బ్లాక్ బర్లి పొగాకును తరలించడానికి టెండర్ల కొరకు జిల్లా మేనేజర్ కు ఉత్తర్వులు జారీ చేయడమైనదని ఆయన తెలిపారు. పొగాకు రైతులకు గ్రేడింగ్ మీద అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రాథమిక పరపతి సంఘాల అకౌంటబిలిటీ గురించి డిసిఒ ను పర్యవేక్షణ కొరకు ఆదేశించడమైనదని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకును నిలువ చేసేందుకు కొత్త గోడౌన్లను అన్వేషించుటకు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులకు, జిల్లా మేనేజర్ కు బాధ్యతలు అప్పగించడమైనదని ఆయన తెలిపారు . పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించడమైనదని ఆయన తెలిపారు. రైతుల యొక్క పొగాకు నాణ్యత, ప్రమాణాల బాధ్యత బయ్యర్లకు మరియు ప్రాజెక్టు మేనేజర్కు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డిఎం కరుణశ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, వీక్షణ సమావేశం ద్వారా ఎపి ప్రాజెక్టు మేనేజర్ రాజు, ఏపీఎంఎఫ్లు, తదితరులు పాల్గొన్నారు.



# బోయ వాల్మీకి సముదాయాలను(ఎస్టి)

## జాబితాలో చేర్చే ప్రతిపాదనపై వ్యతిరేకత

## యానాది సంఘాల మహాకూటమి

## నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 18)

యానాది సంఘాల మహాకూటమి ప్రస్తుతం బీసీ (ఏ) శ్రేణులలో ఉన్న బోయ, వాల్మీకి సముదాయాలను ప్రస్తుత ప్రభుత్వం( ఎస్టి) జాబితాలో చేర్చే ప్రతిపాదన ను తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఇది రాజ్యాంగం సామాజిక న్యాయం మరియు ఆదివాసి హక్కుల పట్ల తీవ్ర అవమానం ఈ నిర్ణయం నిజమైన ఆదివాసీల జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోందని యానాది సంఘాల మహాకూటమి నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య తెలిపారు. 342వ ఆర్టికల్ ప్రకారం ఏవైనా జాతిని ఎస్టీగా గుర్తించడానికి రాష్ట్ర గవర్నర్తో సంప్రదించిన తర్వాత మాత్రమే రాష్ట్రపతి ఆ ప్రకటన చేయగలరని తదనంతరం ఏ మార్పు అయినా పార్లమెంటు చట్టం ద్వారా మాత్రమే అమలులోకి రావాలని తెలిపారు. ప్రస్తుతం ఎస్టిలకు ఆరు శాతం రిజర్వేషన్ ఉంది దాన్ని 10 శాతం పెంచే ప్రతిపాదన ఉందని 18 లక్షల కొత్త సభ్యులు ను చేర్చడం వల్ల చిన్న గిరిజన జాతులు చెంచు యానాది ఎరుకలకొండ దొరలు తమ న్యాయమైన సంక్షేమ ఫలాలు సామాజిక అసంతృప్తికి అవకాశం ఉందని ఈ నిర్ణయం గిరిజన వర్గాల్లో అసంతృప్తికి దారి తీసే ప్రమాదం ఉంది. గిరిజన సాంప్రదాయ విధి విధానాలకు భిన్నంగా ఉందని మరియు పార్లమెంటు ఆర్టికల్ 342 గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము గిరిజన ప్రజల ప్రతినిధులు రాష్ట్ర సభలో మరియు పార్లమెంట్లో ఈ యొక్క సమస్యను గట్టిగా లేవనెత్తాలని పౌర సమాజం గిరిజన సమాజాలు ఆందోళన గౌరవించి న్యాయంగా పరిశీలించాలని కోరుతోంది.రాజ్యాంగ సాంస్కృతిక ప్రమాణాలు ఆధారంగా జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. మార్చి 24 2023 ఆమోదించిన రిజర్వేషన్ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని యానాది సంఘాల మహాకూటమి కోరుతుంది.

# చెత్త సేకరణ జరుగుతుందా లేదా ఆరా తీసిన సీఈవో బి చిరంజీవి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 18)

మండలంలోని సింగర బొట్లపాలెం గ్రామంలో శుక్రవారం జడ్పీ సీఈఓ చిరంజీవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని గ్రామస్తులు అని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇంటి నుండే తడి చెత్త, పొడి చెత్త ని విడివిడిగా సేకరించాలని హరిత రాయబారులకు చెప్పి అవగాహన చేయడం జరిగిందన్నారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును సందర్శించి అక్కడ తయారవుతున్న వర్మీ కంపోస్ట్ ను, నాడపు పిట్స్ ను పరిశీలించి సలహాలు ఇవ్వటం జరిగింది. అలాగే మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ను పరిశీలించి 5000 జనాభా కి చెత్త ఆటోతో పాటు చెత్త రిక్షాలు 4 కొనాలని ఆదేశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, పంచాయతీ కార్యదర్శులు గీత నారాయణ, గ్రామ ప్రజా ప్రతినిధులు రమణారెడ్డి , మండల ప్రసాద్, హరిత, రాయబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబును కలిసిన వైసీపీ నూతన కమిటి



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 18)

వైసీపీ కొనకనమిట్ల మండల వివిధ అనుబంధ విభాగల అధ్యక్షులు శుక్రవారం మార్కాపురంలోని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్ఛార్జి అన్నా వెంకట రాంబాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధ్యక్షునిగా (మంగాపురం సర్పంచ్) బేత ప్రకాష్రెడ్డి, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా తంగిరాల బ్రహ్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షునిగా పాలూరి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నభి, వింగ్ అధ్యక్షునిగా తుగుంట్ల నగార్జునరెడ్డిని నియమించారు. తమ మీద నమ్మకంతో తమకు ఇచ్చిన పదవికి న్యాయం చేకూర్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ వెంకటరెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రజా పోరు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 18)

మార్కాపురంలో పట్నంలో కాంగ్రెస్ నాయకులు మూడో వార్డు పరిధిలో గల సుందరయ్య కాలనీ సందర్శించారు. అక్కడ ప్రజలను అడిగి వాళ్ళ యొక్క సమస్యలను తెలుసుకున్నారు. అయితే ఇక్కడ ఆ కాలనీ ఏర్పడి 24 సంవత్సరాలు అయిన ఇప్పటికీ సరైన రోడ్డు లేవని తాగునీటి వసతి లేదని ఇప్పటివరకు ఇళ్ల పట్టాలు మంజూరు కాలేదని అక్కడ ప్రజలు వివరించారు కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ లోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను తీర్చాలని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రిహానాబాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డోలాకు కృతజ్ఞతలు తెలిపిన కర్ణ కోటిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్ఛార్జి, జులై 18)

కొండపి ఏఎంసీ చైర్మన్గా నియమితులైన కర్ణ తిరుపతమ్మ భర్త పొన్నలూరు మండల టీడీపీ నాయకుడు కర్ణ కోటిరెడ్డి శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, పొన్నలూరు మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, పొన్నలూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సాయి సరోజ్ మయూరి థియేటర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం

తప్పిన ప్రాణ, ఆస్తి నష్టం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

నగరంలోని కర్నూల్ రోడ్డులోని సాయి సరోజ్ మయూరి థియేటర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే సాయి సరోజ మయూరి థియేటర్ ప్రక్కనగల భవనం పైన నిర్మించిన సెల్ టవర్ జనరేటర్ షార్ట్ సర్క్యూట్తో మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆ ప్రాంతంలో సినిమా థియేటర్లతోపాటుగా షాపింగ్ కాంప్లెక్స్, కన్వెన్షన్ హాల్, హెూల్సేల్ మెడికల్ అసోసియేషన్ హాల్ ఇవన్నీ కూడా ఉండటంతో ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సెల్ టవర్ వరకు అగ్ని ప్రమాదం సంభవించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఫిల్లింగ్ స్టేషన్ కార్యాలయం ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

ఒంగోలుకు సమీపంలోని వెంగముక్కపాలెం వద్ద ఏర్పాటు చేసిన సుమతి ఫిల్లింగ్ స్టేషన్ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు ప్రారంభించారు. ఫిల్లింగ్ స్టేషన్ను మాగుంట ప్రారంభించగా, పెట్రోల్ పైపును దామచర్ల ప్రారంభించారు. ఫిల్లింగ్ స్టేషన్ కార్యాలయాన్ని మున్సిపల్ మాజీ చైర్మెన్ యక్కల తులసిరావు ప్రారంభించారు. అనంతరం మాగుంట, దామచర్ల మీడియాతో మాట్లాడుతూ వెంగముక్కపాలెం రోడ్డులో ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించడం ద్వారా, ఈ ప్రాంతాల్లో నివసించేవారు పెట్రోల్, డీజిల్ కోసం ఒంగోలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఇకపై వారికి అందుబాటులో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం పట్ల డీలర్ తేజను అభినందించారు. ఈ కార్యక్రమంలో మిషన్ కోడూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మదన్, ఎద్దు శశికాంత్ భూషణ్, జై భీమ్ నాగేశ్వరరావు, హర్ష ప్రితమ్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషం

## ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు












(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 18)

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు వెల్లడించారు. ఒంగోలులోని 11, 13 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒకవైపు గాడిలో పెడుతూ, మరోవైపు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు, లోకేష్ మా ఇద్దరిని మీ ముందుకు పంపించారు - మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా - సుపరిపాలనలో తొలి అడుగులో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల అడుగుతు సాగారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ మా ఇద్దరిని పంపించారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా ? ఉంటే చెప్పండి. మీ సమస్యలను వారికి చెప్పి పరిష్కరిస్తామని ‘ ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యే నగరంలోని 11, 13 డివిజన్లలో ఇంటింటికి తిరిగారు. ముందుగా రైల్వే స్టేషన్ వద్ద టీడీపీ నాయకులు మాగుంట, దామచర్లకు ఘన స్వాగతం పలికారు. పసుపు బెలూన్లు ఎగుర వేశారు. అక్కడ నుండి ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు మీకు అందుతున్నాయా అని ఆరా తీశారు. వృద్ధులు కనిపించినప్పుడు మీకు వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయా అని అడిగారు. పిల్లలు కనిపించగానే తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అయ్యన్న శెట్టి సత్రం స్థలంలో నివసిస్తున్న 54 కుటుంబాల వారు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ను కోరారు. స్పందించిన దామచర్ల వెంటనే చెన్నైలో ఉన్న అయ్యన్నశెట్టి వారసులతో ఫోన్లో మాట్లాడారు. ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న సమస్యలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు దృష్టికి తీసుకురాగా, వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, సీనియర్ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, గుర్రాల రాజ్ విమల్, మంత్రి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరరావు, తాత ప్రసాద్,అట్లూరి వెంకటేశ్వర్లు, పిన్ని బుజ్జి, 11 వ డివిజన్ అధ్యక్షుడు గంగవరపు సందీప్, 13 వ డివిజన్ అధ్యక్షుడు అల్లాడి రాజ్ కుమార్, తెలుగు మహిళ నాయకురాళ్లు బోను దుర్గా, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్కు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్సిసి క్యాడెట్ల ఎంపిక







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 18)

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల (పి.ఇ.సి), 34(ఎ) బెటాలియన్, 185(ఎ) కాయ్ - ఎస్డీ విభాగంకు చెందిన ముగ్గురు ఎన్సీసీ క్యాడెట్లు ు పి. షంషుద్దీన్, పి. నాగరాజు, టి. అజయ్ కుమార్ ు జాతీయ స్థాయిలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు సికింద్రాబాద్ లో నిర్వహించే ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్కు ఎంపిక కావడం గర్వకారణమైన విషయం. ఈ శిబిరం భారత సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుండగా, దేశవ్యాప్తంగా ఎంపికైన ఎన్సీసీ క్యాడెట్లు ఇందులో భాగస్వామ్యం అవుతారు. 10 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో, ఆయుధ వినియోగం, ఫిజికల్ ఫిట్నెస్, ఫీల్డ్ టాక్టిక్స్, డ్రిల్ వంటి అనేక అంశాల్లో క్యాడెట్లకు ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. ఇది వారి డిఫెన్స్ లో చేరే దిశగా కీలక అనుభవంగా నిలుస్తుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రవికుమార్ మాట్లాడుతూ,“ మా కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారు.

ఇది ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది.” అని తెలిపారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ గారు స్పందిస్తూ,పీఈసీ విద్య, క్రీడలు, సామాజిక సేవల రంగాలలో ఎప్పుడూ ముందుంటుంది. ఈ విజయంలో భాగస్వాములైన ఎన్.సి.సి అధికారుల కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం.” అని పేర్కొన్నారు. పీఈసీ ఎన్.సి.సి విభాగం, గతంలో కూడా అనేక జాతీయ శిబిరాల్లో పాల్గొని కళాశాలకు పేరు తెచ్చింది.తల్సైనా శిబిరం, సీఏటీసీ,ఏటీసీ వంటి శిబిరాల్లో పాల్గొనడం ద్వారా వారు రాష్ట్రానికి ప్రతిష్టను తీసుకువచ్చారు అని కూడా తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు క్యాడెట్లకు, మరియు వారిని మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, అధికారులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలపడం జరిగింది.

## గొట్టిపాటి హరికృష్ణ ఆధ్వర్యంలో కందుకూరు ప్రభుత్వాసుపత్రికి రూ.60 వేలు సామగ్రి అందించిన ఉన్నం నిషికల్




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 18)

కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వచ్చే రోగుల అవసరాల నిమిత్తం గొట్టిపాటి హరికృష్ణ సూచనతో తన తండ్రి జ్ఞాపకార్థం ఉన్నాం నిషికల్ చౌదరి రూ.60,000 విలువ చేసే నాలుగు వీల్ చైర్లు, రెండు స్ట్రక్చర్లు,14 సెలైన్స్ స్టాండ్లతో పాటు నాలుగు బీపీ ఆపరేటర్లు విరాళంగా హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ శకుంతలదేవికి అందించారు. ఈ సందర్భంగా దాత నిషికల్ చౌదరి మాట్లాడుతూ నా తండ్రి ఉన్నాం శ్రీనివాసులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరాల నిమిత్తం ఈ వైద్య సామాగ్రిని మా అన్నయ్య గొట్టిపాటి హరికృష్ణ సూచన మేరకు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ సూపర్డెంట్ శకుంతలా మాట్లాడుతూ హాస్పిటల్ వచ్చే రోగుల అవసరాలు నిమిత్తం మంచి మనసుతో తన తండ్రి జ్ఞాపకార్థం విరాళం ఇచ్చిన ఉన్నం నిషికల్ చౌదరికి దానికి సహకరించిన గొట్టిపాటి హరికృష్ణకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సూపరింటెండెంట్ వెంకట్రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట్ నరసమ్మ, హాస్పిటల్ సిబ్బంది సుజాత, రాజేష్ చిట్టిబాబు, ప్రమీల, చిన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి పుట్టినరోజు పాఠశాలలో పెద్ద వెలుగు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 18)

సిద్ది రవీంద్రా రెడ్డి, శ్రావణి దంపతుల కుమార్తె చిన్నారి దార్షిక పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి పట్టణంలోని ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలనిలోని ప్రాథమిక పాఠశాలలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల మధ్య కేక్ కట్టింగ్ నిర్వహించి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. చిన్నారి దార్షిక పుట్టినరోజు సందర్భంగా అర్భటాలకు తప్పకుండా సంతోషాన్ని ఇతరులతో పంచుకోవాలన్న ఆశయంతో చిన్నారి తల్లిదండ్రులు పాఠశాల, అంగన్వాడీ పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు,పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేసి విద్యార్థులకు సమూహ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు ఉత్సవాన్ని సేవా దృక్పథంతో జరుపుకోవడం పేద విద్యార్థులకు విద్యభివృద్ధికి విద్యా సామాగ్రి పంపిణీ చేయడం హర్షించాల్సిన విషయమని అన్నారు. పుస్తకాల పంపిణీ అనేది పేద విద్యార్థుల కోసం చదువు పట్ల ఆశ నింపే ప్రయత్నం అని కనిగిరి మండల విద్యాధికారులు సుబ్బారావు, నారాయణరెడ్డి అన్నారు. ఈ చిన్నారి పుట్టినరోజు ఒక మంచి పని ద్వారా జ్ఞాపకంగా మిగిలిపోతుందని అన్నారు. తమ పిల్లల విద్యాభివృద్ధి సహాయం చేసినందుకు కాలానివాసులు సిద్ది రవీంద్రా రెడ్డి, శ్రావణి దంపతులకు వారి బంధువులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు పి. వి నర్సా రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జయశ్రీ, ఖాసీం సాహెబ్, సంపూర్ణ లక్ష్మి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, చిన్నారి తాతయ్య ఆర్ టి సి డ్రైవర్ సుబ్బారెడ్డి దంపతులు, మేనమామ పల్లకి అయ్యప్ప రెడ్డి దంపతులు,కరకల మహీంద్రా రెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 18)**



రెవెన్యూ శాఖ నిర్వహించే వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్కులు చేర్పులను ఈనెల 23వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి నీటి సుంకాలను వసూలు చేయుటకు తను చర్యలు తీసుకోవాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను, మార్గదర్శులను నిర్ధారించుటలో వారి స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన అధికారులకు సూచించారు. వ్యక్తి యొక్క తలసరి ఆదాయం 15 లక్షల లోపు ఉంటే వారిని మార్గదర్శకులుగా తీసుకోవద్దని, వారి సంవత్సర ఆదాయం 50 లక్షల వరకు ఉంటే వారిని మార్గదర్శకులు కింద చేర్చుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఒక్కో మార్గదర్శికి 10 బంగారు కుటుంబాలను మాత్రమే కేటాయించాలన్నారు. ఎక్కడిమికేషన్స్ ఉన్న వ్యక్తులను వారి ఆదాయం చూడకుండా వారి హెూదా మేరకు మార్గదర్శకులుగా చేర్చాలన్నారు. ప్రజా ప్రతినిధులను కూడా మార్గదర్శకంగా చేర్చాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శకులకు సంబంధించి గ్రామ సభలు ఏర్పాటు చేసి చేర్పులు, తొలగింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 21వ తేదీ లోపు మార్పులు, చేర్పులు పూర్తి చేయాలన్నారు. మార్గదర్శక విషయంలో ఎక్సెల్ షీట్ లో వివరాలు తయారు చేసి మార్పుల కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. బంగారు కుటుంబం, మార్గదర్శకుల ఎంపికను ఈనెల 25 తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. పి4 క్రింద ఒక గ్రూపును తయారు చేసి అందులో ఆర్డీవోలు,డిఎల్డివోలు, మున్సిపల్ కమిషనర్లు ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సిపిఓ కు సూచనలు జారీ చేశారు. ఒక్కో అధికారి ఒక గ్రామానికి వెళ్లి పి4 కార్యక్రమ విషయమై పర్యవేక్షించాలన్నారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. చీరాల, బాపట్ల,రేపల్లె రెవిన్యూ డివిజన్లో ఆన్లైన్ ద్వారా వచ్చిన ఇళ్ల స్థలాల దరఖాస్తుల విషయమై రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు అర్హులైన వారికి సరిపడా స్థలం ఉన్నదా, లేదా అనేది గుర్తించాలన్నారు. గ్రామాల వారిగా ఇళ్ల స్థలాల కేటాయింపుకు అర్హత, అందుబాటులో ఉన్న స్థలాల గురించి ఎంతమందికి స్థలం సరిపోతుంది ఎంతమందికి సరిపోదు తగు వివరాలను అందజేయాలన్నారు. ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాలు నిర్మించిన ఇండ్లను క్రమబద్ధీకరణ చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనధికారికంగా నిర్మించిన ఇండ్ల యొక్క స్థలాల కొలతలను కొలిచి, ప్రభుత్వం నిబంధనల మేరకు ఆ కట్టడాలను నిర్మించుకున్నారా లేదో తనిఖీ చేసి వారికి అర్హత మేరకు ఇండ్ల క్రమబద్ధీకరణ చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో వచ్చే అర్జీలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన లేక మరణించిన వారికి నష్టపరిహారం అందజేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

పోలీస్ శాఖ వారు నుండి హిట్ అండ్ రన్ కేసులపై ఎఫ్ఐఆర్ కాపీలు తెప్పించుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆయన సూచించారు. బాపట్లలో 19, చీరాలలో 5 కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. యుద్ధంలో ప్రాణం త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు స్థలం కేటాయింపులో చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. యుద్ధంలో చనిపోయిన వారి భార్యలకు 300 గజం స్థలం వారు కోరిన చోట ఇచ్చుటకు స్థల సేకరించి ఆ వివరాలను ఆగస్టు 10వ తేదీ లోపు తెలియజేయాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15వ తేదీన ఆ స్థలాలను మంత్రివర్యులు చేతుల మీదుగా ఆ కుటుంబాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో స్మశానవాటికల కొరకు స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు సూచించారు. ఏ ఒక్క గ్రామంలో కానీ, కాలనీలో కానీ స్మశాన వాటికలు లేవనే ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, సిపిఓ షాలేమ్ రాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎల్డివోలు, తదితరులు పాల్గొన్నారు.

## గంగుపల్లిలో సుపరిపాలనతో తొలి అడుగు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 18)**

యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో 42వ బూత్ సుపరిపాలనలో మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోనంగి నాగయ్య తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు వివరించారు. కార్యక్రమంలో గంగుపల్లి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోనంగి నాగయ్య, ముండ్ల దయాకర్, యలగాలి వెంకట సుబ్బయ్య, దేశవాత్ లక్ష్మయ్య, పిట్టమల వెంకటేశ్వర్లు, అమృతపూడి గురవయ్య, దుగ్గే పరమజ్యోతి, దర్శనం ఎప్రాయం, ఎస్సీ సెల్ యువ నాయడుకు దుగ్గే ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో ఛైర్మన్ ఉప్పలపాటి హరిబాబుకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 18)**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు మండల సింగల్ విండో ఛైర్మన్‌గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, పామూరు మండల తెలుగు యువత అధ్యక్షులు, గ్రామపంచాయతీ 8వ వార్డు మెంబర్ ఉప్పలపాటి హరిబాబును పామూరు మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, మండల బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ హరి బాబు గారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కొప్పరపు సుబ్బారావు, కొత్తూరి హరిగోపాల్, పెరమన విజయ్ కుమార్ చారి, ద్రోనాదుల చరణ్, బొంతల హజరత్, పాడే అరవింద్, దేవి శెట్టి పవన్, చామల శ్రీనివాసరెడ్డి, సింగరాజు శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ విజన్ సంస్థ ద్వారా సబ్ కలెక్టర్ సమక్షంలో నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణీ







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 18)**

కందుకూరు నందు పద్మావతి ఫంక్షన్ హాల్లో వరల్డ్ విజన్ ఆ సంస్థ ఆధ్వర్యంలో 57 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ , నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పిల్లలు జీవితంలో లక్ష్యాలు ఏర్పాటు చేసుకోని తద్వారా ముందుకి కొనసాగాలని దాని కోసం సరైన ప్రణాళిక అవసరమని చెప్పడం జరిగింది. అదేవిధంగా అర్థం కాకపోతే టెన్త్ క్లాస్ అయిపోయిన తరువాత, ఏ వైపు వెళ్ళాలి, ఏఏ తరగతులు చదివితే బాగుంటది అనే విషయం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా మనకు నచ్చిన పనిలో సరైన ప్రణాళిక వేసుకొని, పట్టుదలతో చదువుకోవటం ద్వారా జీవితంలో లక్ష్యాలను ఉన్నత లక్ష్యాలు సులభంగా అధికమించవచ్చని చెప్పడం జరిగింది. ఇంకా వరల్డ్ విజన్ సంస్థ వాళ్ళు కందుకూరు మిషన్ పరిధిలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల సంతోషంగా ఉన్నానని, వారు చేస్తున్న సేవ గోప్పదని ఆ సంస్థ చేసే చాలా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఉన్నపటికీ ప్రోగ్రాం బిజీ వలన పాల్గొనలేకపోయాను అని ఏదైనప్పటికి వరల్డ్ విజన్ వారు విద్యార్థుల కోసం చేస్తున్న సేవలు అభినందనమని చెప్పడం జరిగింది ఈ మీటింగ్ సంస్థ స్టాఫ్, వాలంటీర్స్ పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.






## సిద్దినయనపల్లిలో సుపరిపానలో తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 18)**

యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని సిద్దినయనపల్లి గ్రామంలో సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమం టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి గొట్టం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ నిర్వహించి, మై టీడీపీ యాప్ ఎలా ఉపయోగించాలో , బూత్ ఇంచార్జి లకు వివరించటం జరిగింది. అలాగే సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన తల్లికి వందనం, దీపం పథకం కార్యక్రమాలను నాయకుల బృందం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు సింగారెడ్డి అచ్చిరెడ్డి, మూఢమాంచు బాలరాజు, రుద్రపాటి శ్రీను, బిళ్ళ బాలానగయ్య, పొందుగుల పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి ఛైర్మన్ ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అదేశాల మేరకు శుక్రవారం పొదిలి బూత్ నెంబర్ 225 నందు పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌదరి, బాషా, సుబ్బయ్య, పామిడి సురేష్, సుభాని, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో అభివృద్ధి కమిటీ సమావేశం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 18)**

కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో శుక్రవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు త్రాగునీటి సరఫరా,భోజన వసతి ,మౌళిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు.త్వరలోనే విద్యార్థులకు హాస్టల్ వసతి గృహం అందుబాటులోకి వస్తుందని బాగా చదువుకొని కాలేజీ కి మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల ఛైర్మెన్ ఇరగని చలపతిరావు, ఉప సర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపిటిసిలు మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, స్కూల్ ఛైర్మెన్ మూరం మస్తాన్‌రెడ్డి, ఇరగని మాధవరావు, షేక్ అహమ్మద్, కొట్టే అంకయ్య, కదిరి ప్రసాదు, అంజనాద్రి, ప్రధానోపాధ్యాయులు బోడే ప్రసాద్, ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పీ4 పథకం పై సమీక్ష

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 18)**




ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ 4 పథకం సంబంధించి గ్రామసభ పొదిలి పట్టణంలోని 3వ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి లింగయ్య అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ షెక్షావలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పీ 4 మోడల్ ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10 శాతం తెలుగు ప్రవాసాంధ్రులు, అధిక సంపన్నుల సహకారంతో పేదరికం లేని సమాజం సాధించాలనే లక్ష్యంతో పీ 4 సర్వే నందు ప్రభుత్వం నిర్దేశించిన పేర్లు, వారి డేటా పొందుపరిచారు. ఈ సమావేశంలో పొదిలి మండల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రావులకొల్లులో సుపరిపాలనలో తొలి అడుగు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూలై 18)
మండలంలోని రావులకొల్లు, తేటుపేట గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలిగా అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలం లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండవ మురళి మోహన్, అనుమోలు రాజా రమేష్, అనుమోలు సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, యూనిట్ ఇంచార్జ్ చిడిపోతు శ్రీకాంత్, గ్రామ నాయకులు చిన్న కృష్ణయ్య, శ్రీను, వడ్లమూడి శ్రీను, బిజెపి నాయకుడు మాదాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల, సైబర్ నేరాలు బెట్టింగ్ పై విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూలై 18)
మాదక ద్రవ్యాలకు బానిసలు అయితే బతికి బొగ్గు పోలే, డ్రగ్స్ కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ అనుక్ శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలిపారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు చట్టపరమైన చర్యలు శిక్షలు అలాగే సైబర్ నేరాలు బెట్టింగ్ అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులకు సూచనలు చేశారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూలై 18)
సచివాలయం ఉద్యోగస్తులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీలోని కాశిరెడ్డి కాలని 7వ సచివాలయమును ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి హాజర్ పట్టిక మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పదకాలని ప్రజలకు వివరించి అందరికి అందే విధంగా చూడాలన్నారు.ప్రజలు నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి నిర్ణీత కాలం వ్యవధిలో పరిష్కరించ్చాలన్నారు.సచివాలయమునకు వచ్చే ప్రజలు పట్ల ప్రేమాను రాగాలు కలిగి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఎక్కడకుండా అవినీతికి తావు లేకుండ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలని ఆయన ఆదేశించారు.విధులు పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 18)
పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామంలో జరిగిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం వంటి సంక్షేమ పథకాల అమలుపై ప్రజల స్పందనను సేకరించారు. ఇంకా ఎవరికైనా పథకాలు అందకపోతే, వారి వివరాలు సిద్ధం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, ప్రభుత్వ పాలనకు సంబంధించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను కూడా ప్రజలకు పంపిణీ చేశారు. అందులో ఒక్కో పథకం యొక్క లబ్ధిదారులు, లబ్ధి విధానం, పథకాల అమలుపై తాత్కాలిక సమాచారం ఉండేలా రూపొందించారు. ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. గతంలో ఒక అవకాశం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. జగన్ పాలన రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం అమరావతి, పోలవరం, పరిశ్రమల ప్రోత్సాహం వంటి రంగాల్లో అభివృద్ధి ఊపందుకుందని అన్నారు. ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం ద్వారా పిల్లల సంఖ్యను బట్టి మాతృదేవతలకు గౌరవం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నాణ్యమైన భోజనం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతులకు పెట్టుబడి సహాయం కోసం అన్నదాత సుఖీభవ పునరుద్ధరణ, ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. సంక్షేమం, అభివృద్ధి రెండూ సమన్వయంతో నడిపించగల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు కి ప్రతి నాయకులు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు, పార్టీ నాయకులు, చెరువుపల్లి మాల్యాద్రి, చొప్పర బ్రహ్మయ్య, కామినేని అశోక్, కాకుమాని హర్ష, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కనిగిరిలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూలై 18)
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పామూరు మండలంలో బర్లి పొగాకు రైతు సమస్యలపై పర్యటించిన బృందం పామూరు మండలంలో కోడిగుంపల రజసాహెబ్ పేట, అయ్యవారిపల్లి, బోడవాడ గ్రామాల్లో రైతులను కలిసి బర్లి పొగాకు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కోడిగుంపల రజ సాయిపేట బోడవాడ అయ్యవారిపల్లి రేణిమడుగు అక్కంపేట గ్రామాలలో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేసినట్లు చెప్పారు రైతులు కోప్పలి నాగేశ్వరరావు పొన్నగంటి రోశయ్య మాట్లాడుతూ మండలంలో సుమారు 1000 క్వింటాళ్లు సుమారు రైతుల వద్ద బర్లీ పొగాకు ఉన్నదని చెప్పారు ప్రస్తుతం జరుగుతున్న పద్ధతిలో కొనుగోలు జరిగితే నెలల తరబడి సమయం పడుతుందని అన్నారు వర్షాలు మొదలవడంతో పొగాకు మండేలు తడిసిపోతున్నాయి రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు జిల్లాలో ఒకే కేంద్రం కొనుగోలు ఎల్లంపల్లి కావడంతో రైతులు అమ్ముకోవడానికి తీవ్రవ్యయ ప్రయాసాలకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పామూరు మండలమే కాకుండా కనిగిరి నియోజకవర్గంలో బర్లీ పొగాకు విస్తారంగా సాగు చేశారని, ఈ రైతులు పొగాకు అమ్ముకోవడానికి కనిగిరిలో బార్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ పైరవీలకు అవకాశం లేకుండా రైతులందరినీ వరుస క్రమంలో అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు అంతటినీ పూర్తిగా కొనుగోలు చేసి ప్రతిరోజు వెయ్యి చెక్కులను తగ్గకుండా కొనుగోలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్ముడు పోకపోతే రైతులకు ఆత్మహత్య చరణమని వాపోయారు పెట్టుబడులు పెరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. బోడవాడ రైతులు పొగ కొనుగోలు కేంద్రం వెళ్లి తిరిగి మళ్ళీ వర్షాలు పడుతున్నాయి కొనుగోలు లేదని పొగాకు చెక్కులు వెనక్కి పంపారని రాత్రికి వర్షానికి తడిచేయని మేము ఎలా అమ్మకోలో అర్థం కాలేదని రైతులు రైతు సంఘం బృందం వద్ద వాపోయారు వెంటనే ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు కే మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వైవి నారాయణ, మాల కొండయ్య, పుల్లయ్య, బ్రహ్మయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

## విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయం

### రాత పుస్తకాలతో విద్యార్థినీ, విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూలై 18)
విద్యాభివృద్ధికి సహకారం అందించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర కుమార్ వర్మ అన్నారు. శుక్రవారం మద్రిపూడి మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శివరాయుని పేట( ఆది ఆంధ్ర ) నందు చదువుతున్న , 1 నుంచి 5 తరగతులలోని బాలబాలికలందరికి , ఒంగోలులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ సిహెచ్ వంశీకృష్ణ, డాక్టర్ సిహెచ్ శాంత కుమారి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మహేంద్ర కుమార్ వర్మ మా పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు అందించమని అడిగిన వెంటనే విద్యార్థులందరికీ నోట్ బుక్స్ , టేబుల్ బుక్స్ , పెన్నులు , పెన్సిల్లు అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మహేంద్ర కుమార్ వర్మ అధ్యక్షత వహించారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక పాఠశాలలకి శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ద్వారా పేద విద్యార్థులు చదువు కొనసాగించేందుకు సహాయ, సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ నోటు పుస్తకాలను విద్యార్థులు అందరూ అందుకొని, తమ చదువుల్లో వినియోగించుకొని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎం ప్రశాంత్, ఉపాధ్యాయులు కే శ్రీనివాసరావు, ఏ నాగరాజు, బి శ్రీనివాసరావు, జి ఏడుకొండలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూలై 18)
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన ద్వారా నిరసన తెలియజేశారు. పట్టణంలోని ప్రధాన వీధులలో అర్థనగ్న ప్రదర్శన ద్వారా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ్య కార్మికులు లేరని అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి కానుకలు ఇవ్వాలని, పనిముట్లు అందజేయాలని, దుస్తులు పంపిణీ చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మికులకు పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చార్లెస్, లక్ష్మయ్య, ప్రసాద్, సిఐటియు నాయకులు, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com